# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 5 ఫిబ్రవరి 2024 : పేజీలు 8


### కదిలించిన వికలాంగుల

# కన్నీటి కష్టాలు

- వికలాంగులకు నారాయణ సేవ కృషి అభినందనీయం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఉదయ్పూర్లోని నారాయణ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఆదివారం కింగ్ కోటిలోని ఈడెన్ గార్డెన్లో ఉచిత ఆపరేషన్ ఎంపిక మరియు కృత్రిమ అవయవాలు, కాలిపర్ కొలత శిబిరాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హైదరాబాద్లోని వికలాంగులు, వారి కుటుం బాలు, సభ్యులను ఉద్దేశించి మంత్రి ప్రభాకర్ మాట్లా డుతూ .... వికలాంగుల విభాగంలో నారాయణ్ సేవా సం స్థాన్ చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రమాదాలు లేదా అనారోగ్యం కారణంగా వికలాంగులుగా

వివరాలు 2లో

### ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే

# బొందపెడతాం



నాచారం, మేజర్న్యూస్ : ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీని బొందపెడతామని కేటీఆర్ తెలిపారు. మల్లాపూర్లోని విఎన్ఆర్ గార్డెన్లో నిర్వహించిన ఉప్పల్ నియోజక వర్గం విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతు వంద రోజులలో ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని తెలిపారు. రూణ మాఫీ కోసం రైతులు, మహాలక్ష్మి పథకం కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 420 హామిలను ఇచ్చిందని

### ఎమ్మెల్యే కేటీఆర్

తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరితంగా హామిలు ఇచ్చి అధికంలోకి వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ తాడూరి శ్రీనివాస్, రావుల శ్రీధర్రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సోమశేఖర్రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యక్తలు తదితరులు పాల్గొన్నారు.

### మాయమవుతున్న

# సర్కార్ భూములు



స్థానిక టీఆరెఎస్ నేతకు 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గిఫ్టుగా ఇచ్చిన వ్యక్తి ఓ ఎక్స్ సర్వీస్ మెన్ వినడానికి విడ్డూరంగా ఉన్నా అసలు నిజం ఇదే జవహర్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంచర్లుగా చేసి 80 గజాల చొప్పున అముతూ నాడు కోట్ల రూపాయలకు పడగెత్తిన వ్యక్తి అవినీతి అక్రమాలకు అండగా ఉండేందుకు స్థానిక టీఆరెఎస్ నేతను ఎజెండా చేసుకొని ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలంలో గెస్ట్ హౌస్ స్విమ్మింగ్ పూల్ నిర్మించి గిఫ్ట్ గా ఇచ్చాడు... ఈ వ్యవహారంపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ విచారణ జరిపినట్లు సమాచారం

వివరాలు 2లో

- కోట్లు విలువచేసే ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలంలో గెస్ట్ హౌస్ స్విమ్మింగ్ పూల్
- ప్రభుత్వ స్థలంపై స్టేటస్కో స్టే ఆర్డర్
- ఓవైపు 59 జీవో రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- అక్రమ క్రమబద్ధీకరణ రద్దు వర్తించేనా
- జవహర్ నగర్ సర్వే నెంబర్ 476,501 లోని 5 ఎకరాల ప్రభుత్వ స్థలమే సాక్షం
- వేల కోట్లు విలువచేసే జవహర్ నగర్ లోని 6 వేల ఎకరాల ప్రభుత్వ స్థలాలలో కొనసాగుతున్న భూకబ్జాలు

### కాంగ్రెస్‌కు కంచుకోటగా మారనున్న

# సికింద్రాబాద్




ముషీరాబాద్,మేజర్న్యూస్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వీరే-ముఠాగోపాల్ ముషీరాబాద్,,కాలేరు వెంకటేశం అంబర్‌పేట,దానం నాగేందర్ ఖైరతాబాద్ మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్,తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్‌నగర్, , టి.పద్మారావు సికింద్రాబాద్.ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ నాంపల్లి .వీరంతా సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల పరిధిలో ఉన్ననియోజకవ ర్గాలు. ,ఎమ్మెల్యేలు.ఎంఐఎం కూడా బీఆర్ఎస్ మిత్రపక్షమేగా. దీంతో బీఆర్ఎస్ సంస్థాగతంగా బలంగా ఉందని చెప్పాలి. 1957లో సికింద్రాబాద్ నియోజకవర్గం ఏర్పడింది. 1893647 మొత్తం ఓటర్లు. 1957/1962-అహ్మద్ మోహినుద్దీన్ కాంగ్రెస్, 1967 -బీఏ మిర్జా కాంగ్రెస్,

మిగతా 2లో

# కదిలించిన వికలాంగుల కన్నీటి కష్టాలు




**మొదటి పేజి తరువాయి :**మారిన ఈ శిబిరంలోని వికలాంగులను కలవడం తీవ్రంగా కదిలించిందన్నారు. ఈ వికలాంగులకు సహాయం చేయడం, వారిని స్వావలంబనగా మార్చడం ఒక అద్భుతమైన సేవ అన్నారు. శిబిరం ప్రారంభంలో సంస్థాన్ డైరెక్టర్, ట్రస్టీ, దేవేంద్ర చౌబిసా, ముఖ్యఅతిథి ప్రభాకర్ మరియు తెలంగాణ డిప్యూటీ సీఎం భార్య నందిని మల్లులకు మేవారి సంప్రదాయంలో తలపాగా, దుపట్టా శాలువాతో స్వాగతం పలికారు. మాజీ అధ్యక్షురాలు ఉత్తమ్ దమరాణి స్వాగతోపన్యాసం చేశారు. కాగా, హైదరాబాద్ శాఖ కోఆర్డినేటర్ అల్కా చౌదరి ఇప్పటివరకు బ్రాంచ్ సేవలపై వివరాలు అందించారు. నారాయణ్ సేవ యొక్క 39 సంవత్సరాల సేవ, భవిష్యత్తు దార్శనికత గురించిన సమాచారాన్ని సంస్థాన్ మరియు ఆవు సేవా వాలంటీర్ యొక్క పోషకుడు జస్మత్ భాయ్ పటేల్ మంత్రి ముందు పంచుకున్నారు. హైదరాబాద్ శాఖ సలహాదారు, సామాజిక కార్యకర్త రిద్ధేష్ జాగీర్దార్, మరియు ఆశ్రమ ఇన్చార్జి మహేంద్ర సింగ్ శిబిరం ప్రాంగణంలో మార్గనిర్దేశం చేస్తూ అతిథులకు శిబిర సేవల గురించి అవగాహనను అందించారు. శిబిరంలో 100 మందికి పైగా స్థానిక సామాజిక కార్యకర్తలు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. ఈ వికలాంగుల సేవా శిబిరాన్ని నిర్వహించినందుకు సంస్థాన్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కైలాష్ 'మానవ్' మరియు జాతీయ అవార్డు గ్రహీత అధ్యక్షుడు ప్రశాంత్ అగర్వాల్కు కృతజ్ఞతలు తెలిపారు. శిబిరం ఉదయం 8 గంటలకు ప్రారంభమై అర్ధరాత్రి వరకు కొనసాగిందని సంస్థాన్ పీఆర్వో భగవాన్ ప్రసాద్ గౌర్ తెలిపారు. శిబిరంలో దాదావు 1500 మంది వికలాంగుల నమోదు కార్యక్రమం జరిగింది. వీరిలో 150 మంది రోగులను ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా, 850 మందిని కృత్రిమ అవయవాల కోసం కాలిపర్ల కోసం కొలుస్తారు. ఎంపిక చేయబడిన వ్యక్తులందరూ దాదావు రెండు నెలల్లో అధిక-నాణ్యత మాడ్యులర్ కృత్రిమ అవయవాలను అందుకుంటారు. క్యాంపు కో-ఆర్డినేటర్ నరేంద్ర సింగ్ మాట్లాడుతూ ఈ శిబిరంలో ట్రస్ట్ ఉచితంగా భోజనాన్ని అందించిందని, ప్రజలు 350 కిలోమీటర్ల పైగా దూరం నుంచి చికిత్స కోసం వస్తున్నారని తెలిపారు. ఈ శిబిరంలో వైద్యులు సాంకేతిక బృందంతో సహా 35 మంది సభ్యులు సేవలందించారని సంస్థాన్ ట్రస్టీ, డైరెక్టర్ దేవేంద్ర చౌబీసా కృతజ్ఞతలు తెలువుతూ పేర్కొన్నారు. శిబిరం ఇన్చార్జి హరిప్రసాద్ లడ్డా, రిలేషన్ షిప్ ఇన్చార్జ్ రాకేష్ శర్మ, కన్వీనర్ ఐశ్వరీ త్రివేది కీలక పాత్రలు పోషించారు. రాజమాత ఫౌండేషన్, శశి గాంధీ, గుజరాత్ భగానీ ఏపీసీపి కాలేజీ స్టూడెంట్స్ గ్రూప్ స్వచ్ఛంద సేవలు పనిచేశాయి.

## కాంగ్రెస్‌కు కంచుకోటగా మారనున్న

# సికింద్రాబాద్

**మొదటి పేజి తరువాయి :**1971/77-ఎంఎం హసీం తెలంగాణ ప్రజాసమితి,1979/1980 పి.శివ కుమార్ కాంగ్రెస్,1984-టంగుటూరి అంజయ్య కాంగ్రెస్,1987/1989-టి.మణెమ్మ కాంగ్రెస్,1991-బండారు దత్తాత్రేయ బీజేపీ,1996-పీవీరాజేశ్వరరావు కాంగ్రెస్,1998/1999-బండారు దత్తాత్రేయ బీజేపీ,2004/2009-ఎం.అంజన్‌కుమార్ యాదవ్ కాంగ్రెస్,2014-బండారుదత్తాత్రేయ బీజేపీ,2019-జి.కిషన్‌రెడ్డి బీజేపీ ....ఎంపీలుగా విజయం సాధించారు.మొత్తంగా చూస్తే ఎక్కువసార్లు కాంగ్రెస్ కు కంచుకోటగా సికింద్రాబాద్ నియోజకవర్గం ఉందని చెప్పవచ్చు.రెండుసార్లైనా ఎంపీగా కొనసాగటం ఆనవాయితిగా గెలుస్తున్నారని చెప్పవచ్చు. ముస్లీం ప్రజాప్రతినిధులు ,ఎస్సీప్రజాప్రతినిధులు, మహిళా ఎసీప ప్రజాప్రతినిధులు కూడా ఇక్కడ తమ ప్రాభల్యాన్ని చూపారని చరిత్ర చెబుతుంది. ఈసారి ఎంపీ ఎన్నికల్లో ఈ చరిత్రలను తిరగరాసే వారు ఎవరో చూడాలి...!ఔ

## బస్తీ వాసులకు లక్ష్మణ్ సంఘీభావం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ - శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తి ఇళ్ళ కూల్చివేతను నిరసిస్తూ బస్తి వాసులు కొనసాగిస్తున్న నిరసన దీక్షకార్యక్రమానికి మోర్చ జాతీయ అధ్యక్షులు,రాజ్య సభ ఎం పి డా కె.లక్ష్మణ్ మద్ధత్తు పలికారు. ఆయన మాట్లాడుతూ..గతంలో తన ఎమ్మెల్యే హాయంలో స్వామి వివేకానంద నగర్ తో పాటు చాలా బస్తీల కుల్చివేతను అడ్డుకున్నమని. ఇటీవల ఈ బస్తి కూల్చివేతను ఆపేందుకు కలెక్టర్ మరియు జిహెచ్ఎంసి కమిషనర్ లతో మాట్లాడనని,వెనక్కి తగ్గిన అధికారులు, మళ్ళీ కోర్టు ఉత్తర్వుల పేరుతో ఇళ్లను కూల్చివేశారు ఆగ్రహం వ్యక్తం చేశారు.నిస్సహయులైన వివేకానంద నగర్ దళిత పేద ప్రజల డిమాండ్ లకు అనుగుణంగా ఇళ్ళ తో పాటు నష్టపరిహారాన్ని అందించేందుకు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో ఆమోదించి,ప్రజల పై అధికారులు చేసిన కుట్రపూరిత చేర్యలకు,ప్రజలకు కలిగించిన తీవ్ర అన్యాయానికి తగిన న్యాయం చేయాలని ఆదేశించారు.తాను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యను పరిష్కరించే దిశగా సత్వర చర్యలు సూచిస్తూ సమిక్షిస్తాని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ అధ్యక్షులు శ్రీ ఎ.వినయ్ కుమార్ గారు, అసెంబ్లీ కన్వీనర్ రమేశ్ రామ్, డివిజన్ అధ్యక్షులు రత్న సాయి చంద్, మోర్చ నేతలు సలంద్రి శ్రీనివాస్ యాదవ్,శ్రీకాంత్, రాజు, ఉమేష్,మహమూద్, బాల కృష్ణ పాల శ్రీను,సత్తి రెడ్డీ,పక్రాష్ యాదవ్,నర్సింహ,సాయి కుమార్,దోనేటి సత్యం,సురేష్,లక్ష్మి నారాయణ,అరుణ్ కుమార్,సంతోష్,ఆకుల అభిషేక్,ప్రశాంత్,సంపత్ యాదవ్, డేవిడ్,సతీష్ ,పలువురు నాయకులు పాల్గొని నిరసన దీక్ష కు మద్దత్తు తెలిపారు..

## మాయమవుతున్న

# సర్కార్ భూములు



సిటీ క్రైమ్ మేజర్ న్యూస్: మల్లారెడ్డి పై తాజాగా ఎన్నికల సమయంలో దళితుల భూమి అన్యాయంగా లాక్కున్నందుకు కేసు నమోదు అయిన విషయం అందరికీ తెలిసిందే. ఆ సమయంలో ఎమ్మార్వో రాత్ర వరకు విధులు నిర్వహిస్తూ మల్లారెడ్డికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ దళితుల భూములను మల్లారెడ్డికి రిజిస్ట్రేషన్ చేసిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఉన్న అధికారులు ఇప్పటికీ టీఆర్ఎస్ నేతలకు మల్లారెడ్డి అనుచరులకు పనిచేస్తూ జవహర్ నగర్ ప్రభుత్వ భూములను ఎకరాల కొద్ది అందిస్తున్నారు అనడానికి నిలువెత్తు నిదర్శనం. జవహర్ నగర్ లోని సర్వేనెంబర్ 476,501 లో ఏకంగా 5 ఎకరాలలో వెలిసిన విలాసవంతమైన స్విమ్మింగ్ పూల్ మరియు ఫామ్ హౌస్ లను చూస్తే కళ్ళు చెమ్మ గిల్లాల్సిందే. స్థానికంగా ఉండే భూ కబ్జాదారుడు నాడు ఓ అధికార ప్రతినిధికి ఇచ్చిన వైనం ఆలస్యంగా వెలుగులోకి. మరో సర్వేనెంబర్ 681 మరియు 675లో వెలుస్తున్న నిర్మాణాలపై స్థానిక ఎమ్మార్వో మతిన్ బడా బాబులకు దాసోహం పలుకుతూ స్థానికంగా ఉన్న నిరుపేదల ఇల్లు కూలుస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. సిద్దిపేటకు హరీష్ రావు ఎలాగో జవహర్ నగర్ కు మల్లారెడ్డి అలాగే అంటూ తాము చెప్పిందే చట్టం అంటూ నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వరకు చలాయిస్తూ కబ్జాల సునామి సృష్టిస్తున్నారు. అటు టిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలుపరచాలని ఒత్తిడి తెస్తూనే మరోవైపు ప్రభుత్వ ఆస్తులను ఖాళీ చేస్తూ అంగుళం భూమి కూడా మిగలకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారని సమాచారం. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తాడో చూస్తామంటున్న టిఆర్ఎస్ నేతలకు, భూకబ్జాదారులకు సహకరిస్తున్న అధికారులపై ఉన్నత స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకొని జవహర్ నగర్ ప్రభుత్వ భూములను కాపాడి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జవహర్ నగర్ ప్రభుత్వ భూములలో జరుగుతున్న భూ కబ్జాల బాగోతంపై స్థానిక ఎమ్మార్వో మతిన్ దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లినా చర్యలు తీసుకోకపోవడంతో కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. ఇక ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ భూములను కాపాడి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి నిరుపేదలకు అందేలా చూస్తామంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.






## గేమ్ తీరి కెఫే అండ్ ప్లే జోన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కొంపల్లి మేజర్ న్యూస్ : కుటుంబతో కలసి కాలక్షేపంగా గడిపేందుకు గేమ్ తీరి కెఫే అండ్ ప్లే జోన్ చక్కటి వేదిక అని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి పార్క్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన గేమ్ తీరి కెఫే అండ్ ప్లే జోన్ ను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ రుచిక రమైన భోజనంతో పాటు కుటుంబ సమేతంగా వినోదాన్ని పొందేందుకు ఒక చక్కటి వేదికగా గేమ్ తీరి కెఫే అండ్ ప్లే జోన్ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నా యక్, స్థానిక కౌన్సిలర్ వినోద్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ చింతల దేవేందర్ యాదవ్, నిర్వహకులు అభినవ్, సూర్య, అమృతెత్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# విపణిలోకి శామ్ సంగ్ఎస్ 24 సిరీస్ విడుదల

● నగరంలో హ్యాపీ మొబైల్స్‌లో శ్రీలీల సందడి ● అభిమానుల కోలాహలం ● నిత్యజీవితంలో బాగమైన ఫోన్ వినియోగం : నటి శ్రీలీల




హైదరాబాద్, మేజర్ న్యూస్; స్మార్ట్ ఫోన్ ల తయారి సంస్థ శామ్ సంగ్ తమ సరికొత్త గెలాక్సీ ఎస్ 24 సిరీస్ ను రోడ్ నెంబర్ 12 జంక్షన్ లో గల హ్యాఫి మొబైల్స్ వేదికగా టాలీవుడ్ నటి శ్రీలీల ఆదివారం నాడు సాయంత్రం హాఫీ మొబైల్స్ మల్టీ బ్రాండ్ సంస్థ సి.యం.డి క్రిష్ణ పవన్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కోట సంతోష్, ఉపాధ్యక్షులు శరణ్ శ్రీహర్ష్ , శామ్ సంగ్ మార్కెటింగ్ హెడ్ యం.ఎక్స్ ఎమ్మార్ సౌత్ బాలాజీ, శామ్ సంగ్ కీ అకౌంట్స్ మేనేజర్ శన్ముక్ లతో కలిసి హైదరాబాద్ మార్కెట్ లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రాంతమంతా కోలాహలంగా అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఆమె తన అభిమానులకు హ్యాఫీ ఈవినింగ్ అంటూ అభివాదం చేస్తూ..మరింత ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా నటి శ్రీలీల మాట్లాడుతూ తెలంగాణ లో అత్యంత వేగవంతంగా విస్తరిస్తున్న హ్యాఫీ మల్టీ బ్రాండ్ మొబైల్ స్టోర్ ద్వారా శామ్ సంగ్ ఎస్ 24 సిరీస్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచం లో ఎక్కడా ఉన్నా మొబైల్ ఫోన్ వ్యవస్థ మానవ సంబంధాలకు చేరువలో ఉంచుతోం దన్నారు. హ్యాఫీ మొబైల్స్ సంస్థ సి.యం.డి క్రిష్ణ పవన్ మాట్లాడుతూ వినియోగదారుల ఆధరాభిమానాలతో తెలంగాణలో తమ సేవలను విస్తరిస్తూ వస్తుందని, త్వరలో మరిన్ని స్టోర్ లను లాంచ్ చేయనున్నట్లు వివరించారు. వాలెంటైన్ ఆఫర్ గా సెలెక్టడ్ మొబైల్ ఫోన్ లపై యాభై శాతం, యాక్ససెరీస్ పై 70 శాతం డిస్కౌంట్ ఆఫర్ ను ఇస్తున్నట్లు వెల్లడించారు. ఇక యాక్ససెరీస్ లో కోంబో ఆఫర్ లో 143 రూపాయల నుండి 1430 రూపాయలకు అందిస్తున్నామని, ఎల్.ఇ.డి లు 7999, ల్యాఫ్ టాప్స్ ప్రారంభం ధర18,999 అందుబాటులో ఉంచామని వివరించారు. ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కోట సంతోష్ మాట్లాడుతూ తమ సంస్థ ఎల్లప్పుడూ వినియోగదారులకు ఎప్పటికప్పుడు సరికొత్త మొబైల్ ప్రొడక్ట్స్ తో పాటు యాక్ససెరీస్ ను అందిస్తుందన్నారు. శాంసంగ్ ఎస్ 24 సిరీస్ లో అబ్బుర పరిచే అధునాతన ఫీచర్లు ఉన్నాయని, ఇప్పటికే వినియోగదారులు వీటి కొనగోలు కోసం హ్యాఫీకి తరలి వస్తున్నారని అన్నారు. ..

# శ్రీ బోలా శంకర భక్త సమాజ్ నాగ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన పాలక వర్గం ఎంపిక



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ లోని చింతల బస్తీ లోని శ్రీ బోలా శంకర భక్త సమాజ్ నాగ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన పాలక మండలి ఎన్నికల ను మాజీ సెక్రెటరీ రామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతన ఆలయ చైర్మన్ గా పి. సదానంద్. అధ్యక్షుడు గా ఈ . శ్రావణ్ ముదిరాజ్ తో పాటు ఉపాధ్యక్షుడు గా కాకటేకార్ నాగేష్ జనరల్ సెక్రెటరీ..విజేందర్ ముదిరాజ్ తో పాటు కోశాధికారి గా అమర్నాథ్ లు ఎన్నికైనారు. ఎన్నికైన నూతన పాలక మండలి అధ్యక్షుడు మాట్లాడుతూ ఆలయ అభివృాఎద్ధికి భక్తుల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు .

# ఏళ్లు గడుస్తున్న నెలసరి జీతాల పెంపుకు నోచుకోని బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న సపోర్టర్ సిబ్బంది

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.ప్రభుత్వ హాయంలో 2018సంవత్సరంలో ఎంతో ప్రజల ఆరోగ్యంను దృష్టిలో పెట్టుకుని మురికివాడల ప్రజలకు చెంతలోనే ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకోసం 60శాతం కేంద్ర ప్రభుత్వ నిధులు,40శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రారంభించిన బస్తీ దవాఖానాల్లో నిత్యం తమకు అప్పగించిన విధులను ఎంతో బాధ్యతయుతంగా నిర్వహిస్తున్న సపోర్టర్ సిబ్బందికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే జీతాలు ఏమాత్రం సరిపోకపోవడంతో వారు తమకు చెల్లించే జీతాలను పెంచాలంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించుకుంటున్నారు. ప్రస్తుతంకు తమకు కేటాయించే నెలసరి జీతం రూ.8,800లు తమకు ఏమాత్రం సరిపోవడంలేదని, నగరంలో అద్దె ఇంటికే నెలసరి రూ4000ల వరకు చెల్లించవల్సి వస్తోందని,దీనికితోడు పిల్లల చదువు ఫీజులకే తమ జీతాలు సరిపోతున్నాయని,ఇంకా తామేట్లా బ్రతుకు జీవనం కొనసాగించాలంటూ బస్తీ దవాఖానాల్లో గత ఐదు సంవత్సరాలకుపైగా విధులు నిర్వహిస్తున్న సపోర్టర్ సిబ్బంది తమ గోడును నూతన కాంగ్రెస్ ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. బి.ఆర్.ఎస్.ప్రభుత్వం తమచేత గొడ్డు చాకిరీ చేయించుకుని,తమకు కేవలం నెలకు రూ.8,800ల జీతంతోనే సరిపెట్టిందంటూ తమ సపోర్టర్ సిబ్బంది తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో 350కిపైగా బస్తీ దవాఖానాలు పనిచేస్తుండగా,వీటిలో కేవలం హైదరాబాద్ జిల్లాలోనే 250వరకు బస్తీ దవాఖానాలు ఉన్నాయి. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానాలను గ్రేటర్ హైదరాబాద్‌లో 8 జోన్లను ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా ఇదే బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న డాక్టర్లకు,సిస్టర్‌లకు భారీగానే జీతాలు పెంచినా,తమకు చెల్లించే జీతాలుమాత్రం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పెంచకుండ కాలయాపన చేయడంతో, సపోర్టర్ సిబ్బందియే తగిన జోక్యం చేసుకుని,అప్పటి మాజీ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రికి విన్నవించిన తమ గోడును పట్టించుకోలేదని వారు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తాము నిత్యం బస్తీ దవాఖానాల్లో బస్తీ దవాఖానా వైద్య సిబ్బందికి,రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నప్పటికి, తమ సేవలను మాత్రం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం గుర్తించలేదని,అందుకే తమ నెలసరి జీతాల పెంపు "ఏక్కడ వేసినా గొంగడి అక్కడనే" అనే చందంగా మారిందని వారు వాపోతున్నారు.

**టి.డి.ఎస్.డబ్బుల చెల్లింపులోకూడ కాలయాపన!..** బస్తీ దవాఖానాకు వచ్చే రోగులకు సంబంధిత వైద్య సిబ్బంది రోగులకు నిర్వహించే వైద్య పరీక్షలకు సంబంధించిన శ్యాంపిల్స్‌ను సేకరించి, సమీపంలోగల అర్బన్ హెల్త్ పోస్టు కేంద్రానికి ద్విచక్రవాహనాలమీద వెళ్ళి అక్కడి సిబ్బందికి అందజేయవల్సి ఉంటుంది. అంతేగాక ఇతర పరికరాలను తీసుకురావడంకోసంకూడ బయటికి వెళ్ళవల్సి ఉంటుంది. అందుకు సంబంధించిన పెట్రోల్ ఖర్చు బిల్లులకు సంబంధించి టి.డి.ఎస్. బిల్లులనుకూడ సకాలంలో చెల్లించడంలేదని, అత్యవసరంగా తామే డబ్బులు సమకూర్చుకుంటున్నామని, ఇట్టి డబ్బులను సకాలంలో తమ చేతికి అందడంలేదని వారు వాపోతున్నారు. 16 నెలలకు సంబంధించిన టి.డి.ఎస్. డబ్బులు పెండింగ్‌లో ఉంటే,ఇటీవలే కేవలం 4నెలలకు సంబంధించిన టి.డి.ఎస్. బిల్లును ఇచ్చారని,ఇంకా 12 నెలలకు సంబంధించిన టి.డి.ఎస్.డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయని బస్తీ దవాఖానాల్లో విధులు నిర్వహిస్తున్న సపోర్టర్ సిబ్బంది పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికి,ఏనాటికైనా తమ బ్రతుకులు బాగుపడదా! అనే ఆత్మ స్థయిర్యంతో నిత్యం బస్తీ దవాఖానాల్లో విధులు నిర్వహిస్తున్న సపోర్టర్ సిబ్బంది నెలసరి జీతాలను నూతన ప్రభుత్వం అయిన తగిన చొరవ తీసుకుని,పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని వారి జీతాలను పెంచడమేగాక, వారికి చెల్లించవల్సిన 12 నెలల టి.డి.ఎస్.డబ్బులనుకూడ వెంటనే అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకుని,వారి బ్రతుకుల్లో తగిన వెలుగులు నింపాలని ఆశిద్దాం.!




● నేటికి నెలసరి జీతం రూ.8,800లతో నెట్టుకొట్టున్న సపోర్టర్ సిబ్బంది

● టి.డి.ఎస్. డబ్బులు చెల్లింపులోకూడ తీవ్ర నిర్లక్ష్యం

● పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ జీతాలనుకూడ పెంచాలి

**IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATH NAGAR.**
**O.S No. 45 OF 2024**

**Between:**
Sri Munugala Chandra Reddy ...**Plaintiff**
And
Smt. M. Padmini and others
...**Defendants No. 1 to 3**
To
All concerned **(Defendant No. 3)**

**NOTICE**

Please take notice that the above suit filed against you before this Hon'ble Court Vide O.S.No. 45 of 2024. The above suit is posted on 12.02.2024 for your appearance make it convenient to appear on the said date at 10.30 A.M. either in person or through your counsel failing which the matter will be decided in your absence.

All the piece and parcel of land bearing Plot No. 303 admeasuring 200 Sq.Yards of 167.23 sq.mtrs., in Survey No. 172, 174 and 175, situated at Srinivasa Nagar, Phase-I, Koheda Village, Hayath Nagar Revenue Mandal, Presently Abdullapurmet Mandal, Ranga Reddy District, under Koheda Grampanchayath, under registration Sub District Pedda Amberpet and bounded by: North: Plot No. 309, South: 30 feet wide road, East: Plot No. 302, West: Plot No. 304.

All the piece and parcel of land bearing Plot No. 109/1, admeasuring 200 Sq.Yards of 167.23 Sq.mtrs., in Survey No. 172, 174 and 175, situated at Srinivasa Nagar Phase-I, Koheda Village, Hayath Nagar Revenue Mandal, Presently Abdullapurmet Mandal, Ranga Reddy District, under Koheda Grampanchayath, under registration sub District Pedda Amberpet and bounded by: North: Plot No. 136/1, South: 30 feet wide road, East: Plot No. 109/2, West: Plot No. 109.

All the piece and parcel of land bearing Plot No. 85, admeasuring 200 Sq.Yards of 167.23 Sq.mtrs., in Survey No. 122, situated at Koheda Village, Hayath Nagar Revenue Mandal, Presently Abdullapurmet Mandal, Ranga Reddy District, under Koheda Grampanchayath, under registration sub District Pedda Amberpet and bounded by: North: Plot No. 86, South: Plot No. 84, East: Neighbours Land, West: 30 feet wide road.

//By Order of the Court//
**Sd/- M. Prabhakar,** Advocate
H.No. 4-9-592/6, Vinayak Nagar Colony,
Hayath Nagar, Ranga Reddy District-501505.
Cell: 9848884442


# తోబుట్టిన చెల్లెలు వికలాంగురాలిని ఆదుకోవాల్సింది పోనిచ్చి, ఆస్తి కాజేయడానికి కుట్ర



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మనుషుల్లో మానవత్వం కనుమరుగవుతోంది. డబ్బే పరమావధిగా మారుతుంది. తోబుట్టిన చెల్లెలు వికలాంగురాలిని ఆదుకోవాల్సింది పోనిచ్చి, ఆస్తి కాజేయడానికి కన్న కొడుకును ప్రేరేపించాడు ఓ అన్న. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయి బ్రాహ్మణ కులానికి చెందిన పంబి బాబూలాల్ షాపూర్ నగర్ లోని సంజయ్ గాంధీ నగర్ లో ఉంటున్నారు. అతని భార్య ఎన్ పి స్వరూప మానసిక వికలాంగురాలు. ఆమె తండ్రి లేట్ నేలకంఠి పురుషోత్తం తన కూతురైన స్వరూప పేరు మీద 250 గజాల స్థలము, 10 తులాల బంగారాన్ని ఇచ్చాడు. వాటికి సంబంధించిన పత్రాలను తన పెద్ద కొడుకు ఎన్ పి దయానంద్ దగ్గర పెట్టాడు. ఈ క్రమంలో స్వరూప పేరు మీద ఉన్న ఆస్తి డాక్యుమెంట్లను 30 సంవత్సరాల నుండి కాపాడుతున్న తన భర్త పంబీ బాబులాల్ కు ఇవ్వకుండా ఆస్తి కాజేయాలని పథకం పన్నిన ఎన్ పీ దయానంద్ తన కొడుకు డా. ప్రత్యూష్ ను ఎన్ పీ స్వరూప ఆస్తికి గార్డియన్ గా నియమించి అతనికి డాక్యుమెంట్లను అప్పగించాడు. ఇప్పుడు అతను స్వరూప ఆస్తిని అమ్మకుండా అడ్డుపడుతున్నాడు. మానసిక వికలాంగురాలైన స్వరూప సరైన వైద్యం, భోజన వసతి, నివసించుటకు ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది. ఇదిలా ఉండగా ప్రత్యూష్ మరో వ్యక్తితో కలిసి స్వరూప నివసిస్తున్న అద్దె ఇంటికి వెళ్లి ఆస్తి అడిగితే చంపుతానని బెదిరించాడు. స్థానికులు వచ్చి ఎందుకు బెదిరిస్తున్నారని ప్రశ్నించడంతో ప్రత్యూష్ అక్కడ నుండి పారిపోయాడు. ఈ మేరకు బాధితుడు పంబి బాబూలాల్ 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ముఖ్యమంత్రి, హోం మంత్రి, డిజిపి స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని తన భార్య స్వరూప పేరు మీద ఉన్న ఆస్తిని తమకు అప్పగించాలని తమకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా డా. ప్రత్యూష్ నుంచి తమకు ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించమని కోరారు.



# లండన్‌లో మూడు దారులు పుస్తకావిష్కరణ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ముగ్గురు ముఖ్యమంత్రులు వైఎస్సార్, చంద్రబాబు, జగన్ మోహన్ రెడ్డిల రాజకీయ ప్రస్థానాన్ని అమర్ ఎంతో విశదంగా, వివరంగా తన పుస్తకంలో పొందుపరిచారని ప్రభాకర్ అవుతాల అభిప్రాయపడ్డారు. ప్రముఖ జర్నలిస్టు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ రచించిన మూడు దారులు పుస్తకాన్ని ప్రవాసాంధ్రులు లండన్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణలతోపాటు ఆంధ్రప్రదేశ్ విభజన గురించి కూడా ఈ పుస్తకంలో అమర్ ఎన్నో విషయాలు ప్రస్తావించారని చెబుతూ ఈ పుస్తకం అందరూ చదవదగినదని అన్నారు. లండన్ లో స్థిరపడిన పాండిచ్చేరి వాస్తవ్యుడు షాన్ పద్మనాభన్ మాట్లాడుతూ తనకు తెలుగు రాజకీయాల పట్ల మక్కువ ఎక్కువనీ, ఈ పుస్తకాన్ని చదివి తనకు తెలియని ఎన్నో విషయాలు తెలుసుకున్నాననీ చెప్పారు. అలాగే తమిళనాడు వాస్తవ్యుడైన డాక్టర్ శ్రీనివాసన్ జనార్ధన్ కూడా మూడు దారులు పుస్తకం ఆద్యంతం చదివించేదిగా ఉందన్నారు. డాక్టర్ ప్రదీప్ చింత మాట్లాడుతూ మూడు దారులు పుస్తకం చదువుతుంటే అమర్ దేవులపల్లికి రాజకీయాలపై గల విస్తృఎత పరిజ్ఞానం, జర్నలిస్టుగా ఆయనకున్న అనుభవం తనకు ఆశ్చర్యం కలిగించాయన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ పెండేకంటి కూడా మాట్లాడారు.

# మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సమాజంలో నేడు మహిళలు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని, ఏ సమస్యొచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటూ తమ వృఎత్తిలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద సూచించారు. ఆదివారం ఐడిపిఎల్ లోని ఎంపిఆర్ కన్వెన్షన్ నందు ఏర్పాటు చేసిన నారీ ఎగ్జిబిషన్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే దేశాభివృఎద్ధి సాధ్యమన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్టాలిన్ స్టాల్ లను ఎమ్మెల్యే వీక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శృఎతి రెడ్డి, దుర్గారాణి, అర్చనారాణి, తదితరులు పాల్గొన్నారు.

# అభినవ్ సర్ధార్‌కు ఉత్తమ నట సేవా దీప్తి బిరుదు ప్రధానం

. సోమాజిగూడ/మేజర్ న్యూస్: భినవ్ సర్దార్ కేతావత్తు ఉత్తమ నట సేవా దీప్తి బిరుదు వరించింది. ఆదివారం నగరంలో తేజస్విని కల్చరల్ అసోసియేషన్ నిర్వహించిన తెలుగు సంక్రాంతి సంగమం ఆధ్వర్యంలో ఈ బిరుదును ప్రముఖ నటుడు మురళీ మోహన్ అభినవ్ సర్ధార్కు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్కు చెందిన నటుడు అభినవ్ సర్ధార్ మాట్లాడుతూ చిన్న సినిమా, సీరియల్స్, వెబ్సిరీస్ అని కాకుండా వచ్చిన ప్రతీ మంచి పాత్రకు తాను న్యాయం చేసేందుకు ప్రయత్నం చేశానని ఈ బిరుదు తనపై మరింత బాధ్యతను పెంచిందిన భవిష్యత్లో ప్రతీ ఒక్కరు గుర్తుంచుకునే విధమైన పాత్రలను పోషిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎస్వి.




సుధాకర్, మాజీ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్రావు, ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ గంగాధర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : కొలన్ హనుమంత్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కొలన్ హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా ఆకర్షణీయ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ 23వ డివిజన్ కు చెందిన నాయకులు మందాలవు రమేష్, గోలి శ్రీనివాసరావు, వెంకట్రావు వారి మిత్రమండలి, 22వ డివిజన్ నుంచి మురళి, వివిధ డివిజన్ నుంచి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# పరిమాణం కాదు పరిణామం ముఖ్యం

## పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ధూమపానం,పొగాకు అలవాట్లకు దూరం గా ఉంటే కాన్సర్ మన దరిదావుల్లో కి రాదని, జబ్బు వచ్చాక చికిత్స కోసం బెంగటిల్లే కంటే .. నివారణే ఉత్తమ అని పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. ఆదివారం నాడు ఆయన ప్రపంచ కాన్సర్ దినోత్సవం సందర్భంగా..హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో తన ద్విచక్ర వాహనం పై పర్యటించి, ఆయా ప్రాంతాల్లో స్మోకర్స్ కు కౌన్సిలింగ్ చేయడమే గాక కొందరి చేత బీడీ ,సిగరెట్ మానేస్తా అని ప్రతిజ్ఞ చేయించారు.తదనంతరం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ చేరుకున్నారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ సరదాగా చేసుకునే స్మోకింగ్ అలవాటు వల్ల ఆరోగ్యం క్షీణించడ మే గాక గుండె జబ్బు లు , వచ్చే అవకాశం లేక పోలేదని హితవు చెప్పారు.మీ శ్రేయోభిలాషి అని చెప్పుకునే మిత్రులు, సన్నిహితులు తమ స్నేహితుల కు ధూమపానం అలవాటు ఉంటే..మన కెందుకు లే అని ఊరుకోకుండా..దమ్ము కొట్టడం మానవయ్యా అంటూ వినమ్రంగా ప్రార్థించాలన్నారు.ఒక వేళ దోస్తులు స్మోకింగ్ చేస్తే..వారికి దూరంగా ఉంటే..మనసు నొప్పించకుండా ఫలితం రాబట్ట వచ్చునని చెప్పారు. విధి నిర్వహణలో భాగంగా వందల గ్రామాలు, వేల కిలోమీటర్లు ప్రయాణించి ఎంతో మంది ని ధూమపానం మానేలా శక్తి వంచన లేకుండా మాచన రఘునందన్ కృఎషి చేశానన్నారు.2024 వత్సరం మే 31 న వరల్డ్ నో టుబాకో డే వరకల్లా 2024 కిలో మీటర్లు ప్రయాణించి సాధ్యమైన మేరకు స్మోకింగ్ అలవాటు ను మానెలా చేస్తానన్నారు. సమాజం లో పరిణామం కోసం తాపత్రయ పడే తన తపన లో ఎంత మంది ని మార్చాను అని పరిమాణం పై దృఎష్టి పెట్టలేదన్నారు. ఓ మంచి పని చేస్తూ పోవడం లో నే ఆత్మ సంతృఎప్తి ఉందని అభిప్రాయ పడ్డారు.



సనత్‌నగర్, మేజర్‌న్యూస్ : శ్రీ వల్లభ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అమీర్ పేట లోని ్లా రోడ్ లో గల మున్సిపల్ గ్రౌండ్ లో అమీర్ పేట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవం లో మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం నిర్వహకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సుబ్బారావు, నిర్వహకులు శ్రీనివాస్ గుప్త, ప్రవీణ్, బాలాజీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ 22, 23 డివిజన్ వాసులు 100 మంది ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను ప్రతిఒక్కరికి అందేలా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్



కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, రమేష్, అరవింద్, వీరబాబు, టేకుల ప్రవీణ్ రెడ్డి, మహేష్, శ్రీశైలం యాదవ్, రఫాత్, అమృఎత రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

## -మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు





కాప్రా, మేజర్‌న్యూస్ : కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.ఆదివారం మల్లాపూర్ వివిఎన్ఆర్ హాల్లో ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు.మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అని అన్నారు. ఉప్పల్ శాసన సభ్యులు గా బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఆయన కృాఎతజ్ఞతలు తెలియజేశారు.కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన తమ పార్టీ అండగా వుంటుంది అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంబిసి ఛైర్మెన్ తాడురి శ్రీనివాస్, మాజీ కార్పొరేషన్ ఛైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి ,పార్టీ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి ,భద్రారెడ్డి కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, ఉద్యమకారులు ,మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# కుల గణనపై దేశవ్యాప్త ఉద్యమం ఉధృతం చేస్తాం

## - ఢిల్లీలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన - బిజెపి ప్రభుత్వంపై నిప్పులు చేరిన ఆళ్ళ రామకృష్ణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కుల గణన పై సుప్రీంకోర్టులో బిజెపి ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఢిల్లీలోని ఆంధ్ర, తెలంగాణ భవనం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ నాయకులు జాతీయ ఓబిసియకుల పరిరక్షణ ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రామకృాఎష్ణ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ల రామకృాఎష్ణ మాట్లాడుతూ... సుప్రీంకోర్టులో కుల గణన అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో తాను కేసు వేశానని అన్నారు. ఈ కేసు తీర్పు బీసీలకు అనుకూలంగా దేశంలో సామాజిక న్యాయం జరిగే విధంగా రాబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. కుల గణనకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోపోతే, దేశవ్యాప్తంగా ఉద్యమం ఉధృాఎతం చేస్తామని తెలియజేశారు. మోడీ ప్రభుత్వం భారతదేశం లో కుల గణన సాధ్యం కాదని తాను వేసిన కేసులో సుప్రీంకోర్టు లో అఫిడవిట్ దాఖలు చేసారనీ అన్నారు.కానీ కుల గణన చేసి రిజర్వేషన్లు పెంచడం సాధ్యమవుతుందని బీహార్లో నితీష్ ,తేజస్వి యాదవ్ ప్రభుత్వం నిరూపించాయ అన్నారు. ప్రఖ్యాత సుప్రీంకోర్టు న్యాయవాది కేఎస్ చౌహాన్ సుప్రీంకోర్టు కు తమ తరుపున విచారణకు హాజరుకానున్నారనీ పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి అడ్డంకులు సృాఎష్టించకూడదని బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్, కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు జక్రిపోతుల పరశురాం, ఆంధ్రప్రదేశ్ జేఎన్యూ విద్యార్థి నాయకుడు సంపత్ ,దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్‌నేత ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన

**పాల్గొని పరీక్షలు చేయించుకున్న సి.ఐ రవికుమార్, కాలనీల వాసులు**

**సామాజిక కార్యకర్త విజయ్‌నేత సేవలను కొనియాడిన వక్తలు**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఆదివారం ఆర్‌ఎస్ఎస్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాప్‌కు విశేష స్పందన లభించింది. కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమానికి వనస్థలిపురం సి.ఐ. రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా యువత ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిదులు దుబాయ్ రాజు, వెంకటేశ్వర్‌రావు, దనలక్ష్మి, రెడి టు సర్వ్ ఫౌండేషన్ ఛైర్మన్ శంకర్, నాయకులు బసవరాజు శ్రీనివాస్, అశోక్‌గౌడ్, తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ సంపత్‌రెడ్డి, సంజయ్, చైతన్యపురి అద్యక్షులుజలందర్‌రెడ్డి, ఎన్జీఓస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పెద్దలు సుబ్బారావులు



హాజరై సమాజ హితం కోరుతు గద్దె విజయ్ నేత నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. యశోద ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ సమాజ హితం కోరుతు సామాజిక కార్యకర్తగా తన మిత్ర బృందంతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలనీల వాసుల సౌకర్యార్ధం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా విజయ్‌నేత కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీవి చౌదరి, కషబ్, బాలరాజ్, భాను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ‘ఏ ఎండకా గొడుగు’ నవల ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః రచయిత బాలగంగాధరయ్య రచించిన ‘ఏ ఎండకా గొడుగు ’ నవల ఆవిష్కరణ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగింది.రసమయి సంస్థ ఆధ్వర్యంలో ప్రొ.ముదిగొండ శివప్రసాద్ రచించిన ‘అమృతోదయం’ నవల ఆవిష్కరణలో జరిగింది. తమిళనాడు పూర్వ పీఎస్ రామమోహనరావు,డా.మేడసాని మోహన్,డా.ఈమని శివనాగిరెడ్డి, డా.రవిశంకర్,ఎం.నరసింహప్ప, ఆశాలత, డా.ఎంకేరాము,కే.నరసింహరావు ,పద్యనటుడు జంగయ్యగౌడ్ అతిథులుగా హాజరయ్యారు. వీరంతా బాలగంగాధర య్య రచించిన నవలను ప్రశంసించారు.బాలగంగాధరయ్య మాట్లాడుతూ హిందువుగా పుట్టిన ఓ వ్యక్తి పాతబస్తీలో ముస్లీంగా పెరిగి,నిజం తెలియడంతో అక్కడ నుండి వెళ్ళిపోయి క్రిస్టియన్‌గా మతప్రచారకునిగా మారతాడని, రాజకీయనాయకునిగా అవతారం ఎత్తి ,అదీ కుదరక మళ్ళీ హిందువుగా తన గూటికి వచ్చేస్తాడని అన్నారు.ఈ ప్రస్థానంలో మూడు మతాలలోని మంచి,చెడులపై విశ్లేషణ జరుగుతుందని,మనిషి తన స్వార్ధం కోసం ఏ ఎండకా గొడుగు పట్టే వైఖరిని ఈ నవలలో విమర్శించడం జరిగిందని ర చయిత బాలగంగాధరయ్య పేర్కొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ ఆదివారం ఉప్పల్ నియోజక వర్గ విజయోత్సవంలో సభలో కేటీఆర్ కు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవీ యాదవ్ పుష్ప గుచ్ఛం అందజేశారు.

# ఉచిత ఉపనయనాలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీవాగ్దేవి సంస్కృత భారతి శైవమహాపీఠం జంటనగరాల శాఖ ఆధ్వర్యంలో బ్రాహ్మణులకు సామూహికంగా ఉపనయనం కార్యక్రమం ఈనెల 11న దీప్‌దయాళ్‌నగర్‌లోని విజయ వినాయక దేవాలయంలో జరుగనుంది.ఫిబ్రవరి 6లోపు వివరాలకోసం శివశ్రీ నిర్మలసంధ్య, అంబికానందశర్మ ఓ ప్రకటనలో తెలిపారు.99 486 434 94 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

# బిజెపిలో చేరిన ప్రముఖ వ్యాపారవేత్త సుధాకర్ గాందే



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రముఖ వ్యాపారవేత్త సుధాకర్ గాందే బీజేపీలో చేరారు. ఆదివారం ఢిల్లీ లోనీ బిజెపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలోకి సాదరంగా ఆహ్వానించి కమలం కండువా కప్పారు.తెలంగాణలో అత్యంత ప్రభావవంతమైన అతి కొద్ది మంది వ్యక్తులలో సుధాకర్ గాంధీ ఒకడని కొనియాడారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృాఎషి చేసిన సుధాకర్ పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉందని బీజేపీ ప్రముఖులు పేర్కొన్నారు. పార్టీ అభివృాఎద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కష్టపడతానని ఈ సందర్భంగా సుధాకర్ గాందే వెల్లడించారు.

# ఐఎన్టియుసికి ఒక లోక్సభ టికెట్ కేటాయించండి

## - మల్కాజ్గిరి లోకసభ నియోజకవర్గం నుండి పోటీకి దరఖాస్తు
## - ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రానున్న లోక్స భ ఎన్నికల్లో ఐఎన్టియుసికి ఒక టికెట్ కేటా యిం చాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకు ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందిస్తున్న తనకు మల్కాజ్గిరి లోకసభ నియోజకవర్గం నుండి పోటీకి అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసారు. హైదరాబాద్, నాంపల్లి గాంధీ భవన్ లో ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్ ను కలసి తన దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... గత అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ల కేటాయింవులో ఐఎన్టియుసి నాయకుల సేవలను కాంగ్రెస్ అధిష్టానం విస్మరించిందని వాపో యారు. అందుకే వచ్చే లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్టియుసి కు ఒక టికెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని మొత్తం అన్ని లోక్సభ నియోజకవర్గాలలో ఐఎన్టియుసి బలంగా ఉందని, కాంగ్రెస్కు ఓట్లను సమీకరిం చగల శక్తి ఉందని తెలిపారు. మల్కాజ్గిరి లోకసభ నియోజకవ్ర్గంలో దాదావు రెండు లక్షల వడ్డెర సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉన్నారని, కార్మికవర్గం నుండి కూడా అధిక ఓటర్లు ఉన్నారని, స్వతగా కార్మిక నేతను, వడ్డెర సామాజికవర్గానికి చెందిన తనకు మల్కాజ్గిరి లోకసభ నియోజకవర్గం నుండి పోటికై కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే తప్పకుండ విజయం దక్కుతుందని గుంజ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్ర మంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రేణుక, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జి.వి. నారాయణ, నాయ కులూ బాలరాజ్ గౌడ్, శామ్యూల్ లు పాల్గొన్నారు.

# సత్య హరిశ్చంద్ర పద్య నాటక ప్రదర్శన



ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ – తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యం తో హితైషి ఫౌండేషన్ ఫర్ థియేటర్ ఆర్ట్స్ హైదరాబాద్ –సంస్థ వార్షికోత్సవ వేడుకలు 3.2.2024, శనివారం భారత్ వికాస్ పరిషత్, కుకట్పల్లి నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ సత్య హరిశ్చంద్ర పౌరాణిక పద్యానాటకం ప్రదర్శింపబడింది. నైవేలి వెంకట కృ్ాఎష్ణ,సాయిలక్ష్మీ చాగంటి, జి. మనిపాల్ రెడ్డి అద్భుత నటనను ప్రదర్శించి ప్రేక్షకులను సమ్మోహనపరిచారు. ఇతర ముఖ్యభూమికలను దాసరి జయరాం, నాగరాజు, మాస్టర్ హ్రాఎహికేష్ మొదలైన కళాకారులు పోషించారు. ఈ నాటకానికి సంగీతం డా. నామా చంద్రబాబు నాయుడు అందించగా, డోలక్ పై బ్రహ్మం, సహకారాన్నం దించారు. ఆహార్యం. బి. పరమేశ్వర్ సమాకుర్చగా, రంగాలంకరణ, రంగోద్దీపన రఘు అందించారు.అధిక సంఖ్యలో ఆహుతులు హాజరై కార్యక్రమం జయప్రదం చేసారు

## ఉచిత మోగా ఆరోగ్య శిబిరంను ప్రారంభించిన కార్పొరేటర్



నాచారం, మేజర్న్యూస్ : ఉచిత మోగా ఆరోగ్య శిబిరంను ప్రారంభించిన కార్పొరేటర్. నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటినగర్ కమ్యూనిటీహాల్లో డాక్టర్ గుణాస్ డయాగ్నస్టిక్స్ ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత మోగా ఆరోగ్య శిబిరంను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ప్రారంభించారు. ఉచిత ఆరోగ్య శబిరంలో 250 మంది వైద్యసేవలను వినియోగించుకున్నారని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుణ భగవంత్రెడ్డి తెలిపారు. సంస్థ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నందకిషోర్, డాక్టర్ ప్రవీన్కుమార్, డాక్టర్లు వికాస్, భార్గవి, కావ్య, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్, హెచ్ఎంటినగర్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు కోటేశ్వర్రావు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ వైస్ ఛాన్సర్గా మాదిగ జాతి బిడ్డలకు అవకాశం కల్పించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణలోని 12 యూనివర్సిటీలకు నియమించే వైస్ ఛాన్సులర్లలో ఉస్మానియా వైస్ ఛాన్సర్ గా మాదిగ బిడ్డకే అవకాశం కల్పించాలని బంధు సొసైటీ , హైదరాబాద్ సంస్థ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్లోని ప్రెస్ క్లబ్ లో వారు నిర్వహించిన విలేకరుల సమావేశంలో సొసైటీ ప్రతినిధులతో కలిసి ప్రెసిడెంట్ పి వీరస్వామి, ఓయూ విఆర్ఎస్ ప్రొఫెసర్, డాక్టర్ గాలి వినోద్ కుమార్, డాక్టర్, వి . నతానివేలు మాట్లాడారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలకు ప్రభుత్వం చేపట్టిన వైస్ ఛాన్సులర్లు నియామకంలో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యావంతులకు అధిక అవకాశం కల్పించాలని అన్నారు. 12 యూనివర్సిటీలలో రెండు యూనివర్సిటీలకు ఎస్సీ, ఎస్టీ వర్గాల బిడ్డలను వైస్ ఛాన్సర్గా నియమించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యార్హతలు కలిగిన మాదిగలు తీవ్ర అణిచివేతకు గురి అయ్యారని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావరంగంలో జోక్యం కల్పించుకొని వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని ఆవేదన చెందారు. తమ రాష్ట్ర మంత్రివర్గంలో సైతం మాదిగలకు స్థానం కల్పించినందున , గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిం చారన్నారు. విసీల నియామకాల లో ఎస్సీ వర్గాలు లేకుంటే విప్లవం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనివర్సిటీల పాలనలో ముఖ్యపాత్ర వహించే విసి, రిజిస్ట్రార్ ,ప్రిన్సిపాల్ పదవులను మాదిగలు ఇంతవరకు నిర్వహించలేదని పేర్కొన్నారు. ఓయూలో ఎస్సీ ,ఎస్టీ సెల్ డైరెక్టర్ ఉన్న అధికారాలు మాత్రం లేవని చెప్పారు. విసీల నియామకాల్లో మాదిగలకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోనున్నదని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో మాదిగల ఓట్లను ఆకర్షించాలనుకుంటే వారి జనాభా ప్రకారం అవకాశాలు కల్పించాలని బంధు సొసైటీ నాయకులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సోషల్ జస్టిస్ ఫోరం అధ్యక్షులు గ్యార శ్రీనివాస్, వశపాక నరసింహ, పల్లపాటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి నిధులను కోరుతూ కార్పొరేటర్ను కలిసిన సంక్షేమ సంఘం నాయకులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: అగ్రికల్చర్ కాలనీలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృ్ాఎషి చేస్తానని హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. కాలనీ అభివృ్ాఎద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ అగ్రికల్చర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం కార్పొరేటర్ భాను సుజాత నాయకులు కలిసారు. డివిజన్ పరిధిలోని అతిపెద్ద కాలనీ అయిన అగ్రికల్చర్ కాలనీలో రోడ్ల నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి మరియు ప్రభుత్వం దృ్ాఎష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు అయ్యేవిధంగా కృ్ాఎషి చేస్తానని తెలిపారు. రెండు విడతలుగా రోడ్డు నిర్మాణాలకు మంజూరు చేయిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాలనీలో పాదయాత్ర నిర్వహించి సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి జితేందర్ రెడ్డి నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రామచందన్రాయక్ తదితరులు పాల్గొన్నారు.


# 2024 డెస్క్ క్యాలెండర్ కోసం మౌత్ అండ్ ఫుట్ పెయింటింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్తో లీలా ప్యాలెస్లు, హొటల్లు, రిసార్ట్స్ భాగస్వాములుగా లగ్జరీ కలయిక



హైదరాబాద్: మేజర్ న్యూస్: లీలా ప్యాలెస్లు, హోటళ్లు, రిసార్ట్స్ 2024 కోసం డెస్క్ క్యాలెండర్ను ఆవిష్కరించాయి, ఇది కళను సృ్ాఎష్టించే వికలాంగ కళాకారుల అంతర్జాతీయ రిజిస్టర్డ్ సొసైటీ అయిన మౌత్ అండ్ ఫుట్ పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రత్యేక భాగస్వామ్యంతో రూపొందించబడింది. వారి నోరు లేదా పాదం.'కమింగ్ టుగెదర్ టు డూ డూ గుడ్ ఎట్ ది లీలా' అనే థీమ్తో రూపొందించబడిన ఈ క్యాలెండర్, లీలా ప్యాలెస్, హోటల్స్ అండ్ రిసార్ట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మిస్టర్ అనురాగ్ భట్నాగర్ ఈ అద్భుతమైన అసోసియేషన్ గురించి మాట్లాడుతూ, లగ్జరీ గురించిన అవగాహన కాలక్రమేణా కేవలం మెటీరియల్ ఫోకస్ కాకుండా మరింత సుసంపన్నంగా మారింది. నిజమైన భారతీయ లగ్జరీ బ్రాండ్గా , లీలా వద్ద మేము ఈ మార్పును మరియు మన చుట్టూ ఉన్న కమ్యూనిటీలపై చూపుతున్న తీవ్ర ప్రభావాన్ని గుర్తించాము. మా వార్షిక క్యాలెండర్ రూపకల్పనలో సృ్ాఎజనాత్మక సహకారం అందించినందుకు మౌత్, ఫుట్ పెయింటింగ్ కళాకారులకు మేము కృ్ాఎతజ్ఞతలు. ఈ వికలాంగ కళాకారులచే రూపొందించబడిన కళ. మా అనుబంధం కోసం వివిధ ప్రయత్నాల ద్వారా వారి కళాకారులకు మద్దతు ఇవ్వడానికి మేము ఎదురుచూస్తున్నాము. మిస్టర్ బాబీ థామస్, కంట్రీ హెడ్, మౌత్ అండ్ ఫుట్ పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, ఇండియా, ది లీలా ప్యాలెస్లు, హోటల్స్, రిసార్ట్స్తో వారి వార్షిక డెస్క్ క్యాలెండర్ల కోసం భాగస్వామ్యం కలిగి ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము. మా కళాకారులకు వేదికను అందించినందుకు వారికి ధన్యవాదాలు వారి ప్రతిభను ప్రదర్శించండి. మా కళాకారుల పని ది లీలా స్పేస్లో భాగం కావడం మాకు గర్వకారణం.

# ఇండియా ఎంఎస్ దినోత్సవం





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : అన్బ్రేకబుల్ స్పిరిట్- నావిగేటింగ్ లైఫ్ విత్ పేరుతో వుస్తకం ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆవిష్కరించబడింది ఇది నాన్ ఎంఎస్ ప్రొఫెషనల్ శ్రీమతి ఫరీదా రాజ్ ద్వారా రచించబడిన భారతదేశంలోని మొట్టమొదటి వుస్తకం -మల్టిపుల్ స్క్లెరోసిస్ రోగులను ఇకపై అలా పిలవాల్సిన అవసరం లేదు, నేను ఎంఎస్ పేషెంట్స్ని మోస్ట్ స్పెషల్ పేషెంట్స్ అని పిలుస్తాను, ప్రస్తుతం అపోలో హాస్పిటల్స్లో పనిచేస్తున్న ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్,మీనా గుప్తా రోగులు బీమా పరిధిలోకి తీసుకొనిరావాలని ప్రభుత్వాన్ని రావాలని కోరుకున్నారు. ఈ సంవత్సరం డే యొక్క థీమ్ అని ఆమె చెప్పారు.హైదరాబాద్, ఫిబ్రవరి 04, 2024..... ఆదివారం బేగంపేటలోని హోటల్ వివంతలో ఇండియా ఎంఎస్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్బ్రేకబుల్ స్పిరిట్ నావిగేటింగ్ లైఫ్ విత్ ఎంఎస్ అనే వుస్తకాన్ని ఆవిష్కరించారు.ఇది నాన్- ప్రొఫెషనల్ శ్రీమతి ఫరీదా రాజ్ రచించిన భారతదేశం లోనే మొట్టమొదటి వుస్తకం ఈ వుస్తకాన్ని 500 మందికి పైగా అతిథుల సమక్షంలో మాజీ్ర్రా శ్రీ దుర్గా ప్రసాద్ మరియు నిజాంల అసఫ్ జాహీ రాజవంశం యొక్క 9వ అధిపతి , రౌనక్ యార్ ఖాన్, మల్టిపుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు మరియు చైర్పర్సన్ శ్రీమతి మీనా గుప్తా, డాక్టర్ సుధీర్ కుమార్, అపోలో హాస్పిటల్స్ నుండి న్యూరాలజిస్ట్ లాంఛనంగా ఆవిష్కరించారు.సరైన రోగనిర్ధారణ, సకాలంలో చికిత్స, సంరక్షణ మరియు మద్దతుతో చాలా మంది వ్యక్తులు సుదీర్ఘమైన, చురుకైన మరియు ఆరోగ్యకరమైన జీవితాలను గడపవచ్చని ప్రజలకు తెలియజేయడం రచయిత చెప్పిన వుస్తకం యొక్క లక్ష్యం . ఇది వ్యాధి గురించి అవగాహన కల్పించాలనే ఏకైక లక్ష్యంతో ఒక సామాన్యుని ప్రయోజనం కోసం సులభంగా చదవగలిగే మరియు అనుసరించే ఆకృాఎతిలో వ్రాసిన ఆంగ్లంలో వుస్తకం. దీని ధర రూ. 249/- మరియు అమెజాన్లో ఆన్లైన్లో అందుబాటులో ఉంది. మల్టిపుల్ స్క్లెరోసిస్ ఎంఎస్‌తో బాధపడుతున్న వ్యక్తులను ఎదుర్కొన్నప్పుడు ఫరీదా రాజ్ ప్రయాణం ఊహించని మలుపు తిరిగింది. ఈ ఎన్కౌంటర్ అంతగా తెలియని ఈ వ్యాధిపై వెలుగు నింపాలనే ఆమె అభిరుచిని పెంచింది. అన్బ్రేకబుల్ స్పిరిట్: నావిగేటింగ్ లైఫ్ విత్ ఎంఎస్, అనే వుస్తకం, పరిస్థితి వల్ల ప్రభావితమైన వారి జీవితాలను అర్థం చేసుకోవడానికి నిదర్శనంగా నిలుస్తుంది.ఈ వుస్తకం పాఠకులను మల్టిపుల్ స్క్లెరోసిస్తో జీవించే ప్రపంచంలోకి అంతర్దృాఎష్టితో కూడిన ప్రయాణాన్ని ఆహ్వానిస్తుంది. ఇది యొక్క చిక్కులను, దాని ప్రాథమిక అంశాల నుండి వివిధ జీవిత దశలు మరియు సంబంధాలపై దాని తీవ్ర ప్రభావాల వరకు పరిశోధిస్తుంది. యొక్క ప్రాథమిక అంశాలు, యువతపై దాని ప్రభావం, సంబంధాలు, పేరెంట్హుడ్ మరియు భయాలను ఎదుర్కోవడంలో సవాళ్లను అన్వేషించే అధ్యాయాలతో, ఈ వుస్తకం యొక్క భౌతిక, భావోద్వేగ మరియు మానసిక కోణాలపై సమగ్ర దృాఎక్పథాన్ని అందిస్తుంది.హృాఎదయపూర్వక కథనాలు మరియు వ్యక్తిగత అనుభవాల ద్వారా, రచయిత తో నివసిస్తున్న వారు ఎదుర్కొనే పోరాటాలు మరియు విజయాలపై వెలుగునిచ్చారు, అలాగే ఈ ప్రయాణంలో సంరక్షకుల కీలక పాత్ర. పాఠకులు ప్రతి పేజీని తిప్పినప్పుడు, వారు విలువైన అంతర్దృాఎష్టులు, ఆచరణాత్మక సలహాలు మరియు యొక్క సవాళ్లను నావిగేట్ చేయడానికి వ్యక్తులను శక్తివంతం చేసే సంఘం యొక్క భావాన్ని వెలికితీస్తారు. వుస్తకం అవగాహనను పెంపొందించడమే కాకుండా, పరిస్థితి యొక్క పరిమితులకు మించి విస్తరించే సహాయక మరియు సానుభూతిగల నెట్వర్క్ను నిర్మించడంలో మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుంది. అన్బ్రేకబుల్ స్పిరిట్ అనేది ఉన్న వ్యక్తులకు, వారి ప్రియమైనవారికి మరియు ప్రతికూల పరిస్థితులలో మానవ ఆత్మ యొక్క స్థితిస్థాపకత గురించి లోతైన అవగాహనను కోరుకునే ఎవరికైనా ఒక ఆశాజ్యోతిగా నిలుస్తుంది. ఇది జ్ఞానం, కరుణ మరియు ఐక్యత యొక్క శక్తికి నిదర్శనం. సంక్లిష్టమైన పరిస్థితి ద్వారా ఎదురయ్యే సవాళ్లను అధిగమించడం, చివరికి ధనిక, మరింత అనుసం, దానిత జీవితం వైపు మార్గాన్ని ప్రకాశిస్తుంది. ఫరీదా, రచయిత్ర అనేక కోణాలు కలిగిన మహిళ. ఆమె నిశ్శబ్దంగా సమాజం కోసం చాలా ప్రభావవంతమైన పని చేసింది. ఫరీదా మల్టిపుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా-హైదరాబాద్ చాప్టర్ ఎంఎస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్గా పనిచేస్తున్నారు. ఈ లాభాపేక్ష లేని సంస్థ మల్టిపుల్ స్క్లెరోసిస్ బారిన పడిన వ్యక్తుల సంక్షేమం కోసం పనిచేస్తుంది మరియు (మల్టిపుల్ స్క్లెరోసిస్ ఇంటర్నేషనల్ ఫెడరేషన్)తో అనుబంధంగా ఉంది.మల్టిపుల్ స్క్లెరోసిస్ ఎంఎస్ అనేది కేంద్ర నాడీ వ్యవస్థ ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక నాడీ సంబంధిత రుగ్మత. ఇది చాలా కుటుంబాల జీవితాల్లో విధ్వంసం సృాఎష్టిస్తున్న ఒక సంభావ్య వికలాంగ వ్యాధి అని వుస్తకావిష్కరణకు ముందు ఏర్పాటు చేసిన చర్చా కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు. ఈ ప్యానెల్ చర్చను ఫస్ట్ క్లాస్ క్రికెటర్ మరియు మాజీ రంజీ క్రికెట్ ప్లేయర్ హరి మోహన్ మోడరేట్ చేశారు. -మల్టిపుల్ స్క్లెరోసిస్ రోగులను ఇకపై అలా పిలవాల్సిన అవసరం లేదు, నేను పేషెంట్లను చాలా స్పెషల్ పేషెంట్స్ అని పిలుస్తాను అని అపోలో హాస్పిటల్స్లో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్ చెప్పారు. వుస్తకం గురించి డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ, ఈ వుస్తకంలో చాలా మంది వైద్యులకు తెలియని లేదా ఏ నాడీ సంబంధిత వుస్తకాలు మాట్లాడని చాలా విషయాలు ఉన్నాయి. చికిత్స మందులకు మించినది. చికిత్సకు మించిన విషయాలు ఈ వుస్తకంలో ఉన్నాయని ఆయన చెప్పారు.మీనా గుప్తా మాట్లాడుతూ రోగులు బీమా పరిధిలోకి రారు. ప్రభుత్వం ఈ విషయం లో చొరవ తీసుకోవాలని అన్నారు. కాబట్టి ఈ సంవత్సరం డే యొక్క థీమ్ . ఎంఎస్ రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం నుంచి వికలాంగుల సర్టిఫికెట్లు పొందేందుకు సహకరించాలని ఆమె కోరారు.

# 49వ జాతీయ నేషనల్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు



దుండిగల్ మేజర్ న్యూస్ : అమాటేర్ కబడ్డీ ఫెడరేషన్ అఫ్ ఇండియా (ఏకెఎఫ్ఐ) వారి అధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లిలో నిర్వహిస్తున్న 49వ జాతీయ నేషనల్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు మాజీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొని క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఎంతో నైపుణ్యం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు అనుకూలించక అక్కడితోనే ఆగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికంలో మగ్గుతున్న క్రీడాకారులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని కోరారు.




# కనువిందు



నక్లెస్‌రోడ్ పీపుల్స్‌ప్లాజాలో 15 వ గ్రాండ్ నర్సరీమేళలో కనువిందు చేస్తున్న పూల కనువిందు-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ప్రజా శ్రేయస్సుకై ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా శ్రేయస్సుకై ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయ మని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే కాంక్ష చాలా గొప్పదని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 14వ డివిజన్ లో వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్, లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ విత్ సపోర్ట్ ఆఫ్ విజ్ఞాన్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో నిజాంపేట్ విజ్ఞాన్ స్కూల్ లో మెగా హెల్త్ క్యాంప్, బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ రాజేశ్వరి చౌదరి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈ క్యాంపులో బీపీ, షుగర్, ఈసీజీ, టుడి ఈకో, కంటి పరీక్షలు, క్యాల్షియం టెస్ట్, దంత పరీక్షలు, పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు .ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని తెలిపారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్, లైఫ్ లైన్ ఫౌండేషన్, విజ్ఞాన్ స్కూల్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డాక్టర్ వాసిరెడ్డి, లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యులు రామ రావు, డాక్టర్ స్వాన్ ప్లాస్టిక్ సర్జన్, తదితరులు పాల్గొన్నారు.

# మోదుగ పూలు



సికింద్రాబాద్ కుమ్మరిబస్తీలో మోదుగపూల సోయగం... -ముషరాబాద్ మేజర్‌న్యూస్

# కులాలకు అతీతంగా దేశంలో జాతీయవాదం బలపడుతుంది

## ఎంపీ, ఓబిసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సమాజంలో అన్ని కులాలు సంఘర్షణ లేకుండా సమన్వయ దృా ఎకృథంతో బ్రతికినప్పుడే దేశం అభివృాఎద్ధి చెందుతుందని ఆ మార్గంలో పయనించిన వ్యక్తుల జీవితాలను రచించిన డాక్టర్ పి భాస్కరయోగి పుస్తకావిష్కరణలో రాజ్యసభ సభ్యులు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ పేర్కొన్నారు. శివాజీ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లోని ప్రతాపరెడ్డి హాల్లో జరిగిన డాక్టర్ పి భాస్కర్ యోగి రచించిన సమత్వ సాధనలో సౌజన్యమూర్తులు అనే పుస్తకాన్ని డాక్టర్ కే లక్ష్మణ్ ఆవిష్కరించారు. కులాల కతీతంగా దేశంలో జాతీయ వాదం బలంగా ప్రబలుతుందని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆ దృాఎక్వణంలో మహనీయుల యొక్క జీవితాలను పరిచయం చేసిన డాక్టర్ భాస్కర్ యోగి, అభినందనీయులన్నారు. దేశంలో మేధావులు అంటే వామపక్ష భావజాలం ఉన్నవాళ్లే అన్న భ్రమ నుండి మెల్ల మెల్లగా దేశం బయటపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సామాజిక సమసత కన్వీనర్అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ అణచివేత, విద్వేషం లేని సమాజం నిర్మాణం కావాలని దానికోసం డాక్టర్ భాస్కర్ యోగి రచించిన ఈ పుస్తకం ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు.ప్రజా వాగ్గేయ గోరటి వెంకన్న భాస్కర యోగి గారిని సన్మానిస్తూ తన పాటకు అన్నగారి సాహిత్యము చాలా ఉపకరించిందని అందుకు నేను రుణపడి ఉంటాను అని వారికి నేను పెద్ద అభిమానినని చాటుకున్నారు. కృాఎపాకర్ భారత అభిమాన ట్రస్ట్ సంఘటన మంత్రి మాట్లాడుతూ దేశ హితం కోసం మోడీ మన రాష్ట్ర సంఘటితం కోసం ప్రయత్నం చేస్తున్న భాస్కర యోగి గారు అభినందనలకు పాత్రులు అని ఉటంకించారు. ఈ కార్యక్రమంలో నేషనలిస్ట్ హబ్ సాయి. బీజేవైఎం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్,మురళి మనోహర్, జర్నలిస్టు రానా, దివాకర్ పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఒత్తిడిని జయంచవచ్చు : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పాడతాయని, క్రీడలతో మానసిక ఒత్తిడిని జయంచవచ్చునని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. బాచుపల్లిలో నిర్వహించిన కాసాని కౌసల్య ముదిరాజ్ మెమోరియల్ 49వ జాతీయ కబడ్డీ ఛాంపియన్షిప్ జూనియర్స్ వేడుకకు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తాము నేర్చుకున్న విద్యను ప్రోత్సహిస్తూ కబడ్డీ అంటే కాసాని, కాసాని అంటే కబడ్డీ అనే విధంగా అత్యున్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్న టోర్నీకి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లిలో నిర్వహించడం చాలా సంతోషకరమని, క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొని పల్టీ కొట్టిన రెడీమిక్స్ లారీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మెట్టుగూడ జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం 5 గం. 25 నిమిషాలకు మెయిన్ రోడ్ రైల్వే ఆఫీసర్స్ కల్బ్ వద్ద నాచారం ప్లాంట్ నుండి హైటెక్ సిటీ కన్స్ట్రక్షన్ సైట్‌కి లోడుతో వెళుతున్న రెడీమిక్స్ లారీ బీభత్సం సృష్టించింది. డ్రైవర్ భయంతో పరారైనట్టుగా చిలకలగూడా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీధర్ శేఖర్ తెలిపారు.

# బిజెపి రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్‌ను సత్కరించిన లవ్‌ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర బి.జె.పి. రాష్ట్ర సంఘటనా కార్యదర్శి చంద్రశేఖర్‌ను ఆదివారం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ తరపున చైర్మన్ జస్మత్ పటేల్ ప్రత్యేకంగా ఆయనకు గోమాత జ్ఞాపికను అందజేసి,గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ ఆయనకు విన్నవించారు. బి.జె.పి. రాష్ట్ర నాయకుడిని కల్సి సత్కరించిన వారిలో ట్రస్టీ రిథేష్ జాగిర్దార్,ఆర్.కె. జైన్,సతీష్ అగర్వాల్,డా.జిగ్నేష్ గోకాని తదితరులు ఉన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కేటీఆర్



నాచారం, మేజర్‌న్యూస్ : తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కేటీఆర్. ప్రొఫెసర్ జయశంకర్ సేవా సమితి ఆధ్వర్యంలొ మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, మీర్‌పేట్-హెచ్‌బీ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ సేవా సమితి సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జహార్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి అడ్ హాక్ కమిటీ ఎంపిక

- చైర్మన్‌గా రామారావు
- సభ్యులుగా నలుగురు నియామకం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : : ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న జవహార్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ మ్యాక్ హౌసింగ్ సొసైటీకి అడ్- హాక్ కమిటీ నియామకం జరిగింది.. ఆదివారం నిజాంపేటలోని హౌసింగ్ సొసైటీ స్థలంలో జవహర్లాల్ నెహ్రూ జర్నలిస్ట్ మ్యాక్ హౌసింగ్ సొసైటీ జనరల్ బాడీ సమావేశం హైదరాబాద్ జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ రిజిస్టార్ శ్రీమతి రమాదేవి ఆధ్వర్యంలో సభ్యుల సమక్షంలో సొసైటీకి కమిటీని నియమించారు. ఈ అడ్ హాక్ కమిటీకి ముంజేటి రామారావు చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. సభ్యులుగా వూకంటి శ్రీనివాస్ రెడ్డి, పామరతి హేమ సుందర్, ఎస్ ఎన్ సి ఎన్ ఆచార్యులు, ఎం. ఏ. సర్వర్ ఎన్నికయ్యారు.. వీరి ఎంపిక నియామక పత్రాలను వారికి అందజేశారు. అడ్ హాక్ కమిటీ జనరల్ బాడీ సమావేశం శాంతియుత వాతావరణం లో జరిగినట్లు రమాదేవి ప్రకటించారు. ఈ సందర్భంగా సహకరించిన సహకార శాఖ అధికారులకు, సమావేశానికి హాజరైన జర్నలిస్టులందరికీ అభినందనలు తెలియజేశారు..

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072